# AIIMS Bibinagar signs MoU with National Forensic Sciences University, Gujarat.

## AIIMS-Bibinagar, Gujarat forensics varsity ink pact

**STAFF REPORTER**

HYDERABAD

All India Institute of Medical Sciences (AIIMS)-Bibinagar has signed an MoU with National Forensic Sciences University, Gujarat on Tuesday. It establishes mutually beneficial collaborations in academics, student and faculty exchange programmes, joint research activities, to start joint degree programs, to establish state-of-the-art labss of forensic science, anthropology, odontology and toxicology.

**Source:** The Hindu **Dated:** 22-09-2021

# ‘నేషనల్ ఫోరెన్సిక్’తో ఎయిమ్స్ ఒప్పందం


ఒప్పంద పత్రాలు చూపుతున్న నిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, సెప్టెంబర్ 21 : గుజరాత్‌లోని గాంధీనగర్‌కు చెందిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీతో బీబీనగర్ ఎయిమ్స్ మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి, ఉమ్మడి పరిశోధన, ఉమ్మడి డిగ్రీని ప్రారంభించడం, ఫోరెన్సిక్ సైన్స్, ఆంత్రోపాలజీ, ఓడోంటాలజీ, టాక్సికాలజీ లేబోరేటరీని స్థాపించడానికి ఫోరెన్సిక్ యూనివర్సిటీ సహకరిస్తుందని తెలిపారు. కొత్త కోర్సులను అభివృద్ధి చేయడం, కొత్త ఆవిష్కరణలకు ఈ ఉప్పందం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వర్చువల్ విధానం ద్వారా జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ వికాస్ భాటియా, డాక్టర్ అబ్రహం జాన్సన్, డాక్టర్ ప్రగ్నేశ్ ఫర్మార్ పాల్గొనగా, ఎయిమ్స్‌లో డీన్ డాక్టర్ రాహుల్ నరంగ్, డాక్టర్ యుడుకుల్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ దివ్యారెడ్డి, పీఆర్ఓ శ్యామల పాల్గొన్నారు.

# సమష్టి కృషితో మంచి ఫలితాలు

**బీబీనగర్, న్యూస్‌టుడే:** సమష్టి కృషితో మంచి ఫలితాలు సాధించవచ్చని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. మంగళవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.. ఎయిమ్స్ వైద్య విద్యార్థులు, అధ్యాపకుల పరిశోధనకుగాను నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయం (గాంధీనగర్, గుజరాత్)తో మంగళవారం సమష్టి ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇక్కడి విద్యార్థులు, అధ్యాపకులు (ఫోరెన్సిక్ సైన్స్, ఆంత్రోపాలజీ, ఒడోంటాలజీ, టాక్సికాలజీ విభాగాల) పరిశోధనకు గాను గుజరాత్ యూనివర్సిటీకి వెళ్లవచ్చని, అక్కడి విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనకు ఇక్కడ రావొచ్చని ఒప్పంద పత్రంలో పేర్కొన్నట్లు డైరెక్టర్ భాటియా తెలిపారు. రెండు విశ్వవిద్యాలయాల విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయంతో సమష్టి పరిశోధనలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఎస్వో జునారే, వైస్ ఛాన్స్‌లర్ వ్యాస్, వైద్య బృందం అబ్రహం జాన్సన్, పగ్నేష్‌పర్మార్, డాక్టర్ శ్యామల, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.


బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో ఒప్పంద పత్రాలను చూపుతున్న డైరెక్టర్ భాటియా, ఎన్ఎఫ్ఎస్‌యూ డైరెక్టర్ జునారే, తదితరులు




## జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ అవగాన సదస్సులో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

ఉషాకిరణ్ పాముకుంట్ల

ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ బీబీనగర్ హైదరాబాద్ జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ గాంధీ నగర్ గుజరాత్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మౌ విద్యావేత్తలు మరియు అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలలో పరస్పర ప్రయోజన సహకారాలను నెలకొల్పుతారు.

ఫోరెన్సిక్స్ సైన్స్ ఆంత్రోపాలజీ, ఓడోంటాలజీ టాక్సిక్లోలజీ.వర్చువల్ సెర్మోనేకి డాక్టర్ అబ్రహం జాన్సన్ సహకారం యొక్క పరిధి గురించి డాక్టర్ ప్రజ్ఞేశ్ పర్మార్ మరియు ప్రొఫెసర్ డా.

ఛాన్సలర్ NFSU ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ అభివృద్ధి మరియు సహకారం కోసం తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్సక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా కొత్త కోర్సులు అభివృద్ధి చేయడంలో మరియు కొత్త కొత్త ఆవిష్కరణలను తీసుకురావడానికి దోహదపడతారు డీన్ అకడమీస్ ద్వారా అందించబడింది బీబీనగర్ డా. రహుల్ నారంగ్, డా. యదుకుల్.ఎస్, డాక్టర్. ప్రశాంత్,డా.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కోర్సులు తీసుకొచ్చేందుకు కృషి



అవగాహన ఒప్పంద పత్రాలను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్, వైద్యులు

**• ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

బీబీనగర్: బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి వైద్యారోగ్య పరిశోధనల్లో అంతరాలను పూరించడానికి కృషిచేస్తున్నట్లు డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. వైద్య అధ్యాపకుల మార్పిడి, ఉమ్మడి పరిశోధన, డిగ్రీ కార్యకలాపాలకు సంబంధించి గుజరాత్‌కు చెందిన ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా మంగళవారం ఎయిమ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎయిమ్స్‌లో ఫోరెన్సిక్ విభాగాన్ని అభివృద్ధికి ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్లు రాహుల్ నారంగ్, ప్రశాంత్, దివ్యరెడ్డి, ఎయిమ్స్ పీఆర్ఓ ఇన్‌చార్జ్ ఆఫీసర్, మైక్రో బయాలజీ ప్రొఫెసర్, శ్యామల పాల్గొన్నారు.

## కొత్త కోర్సులను
# అభివృద్ధిపర్చేందుకు చర్యలు

### ఎయిమ్స్ డైరెక్టర్ బాటియా



కోర్సులపై ఒప్పంద పత్రాలను చూపుతున్న ఎయిమ్స్ డైరెక్టర్ బాటియా.

బీబీనగర్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్త కోర్సులను అభివృద్ధి చేయడంతో పాటు సేవలను గుర్తించడంలో మెరుగుదల, ఆవిష్కరణలు తీసుకరావడం కోసం కృషి చేస్తున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా తెలిపారు. గుజరాత్‌కు చెందిన ఫోరెన్సిక్ సైన్స్ సెన్స్ యూనివర్సిటీతో మంగళవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎంతయ విద్యావేత్తలు, విద్యార్థి, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, ఉమ్మడి డిగ్రీ కార్యక్రమాలను ప్రారంభించడానికి పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. వర్సిటీ వేడుకను రాజ్యాంగం జాన్సన్ స్వాగతించారు.